# కార్యక్రమ ప్రణాళిక

## GHMC పరిధిలో నివాసం ఉంటున్న బ్రాహ్మణ యువతీ యువకులకు ఒక శుభవార్త.

పేద బ్రాహ్మణ కుటుంబ నేపథ్యం కలిగి, కనీసం పదవ తరగతి పాస్ అయి ఉండి, 18 నుండి 24 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగులైన బ్రాహ్మణ యువతి యువకులకు తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (TASK) సంస్థ నందు శిక్షణ ఇచ్చి, శిక్షణ పిదప వారిని GHMC పరిధిలో ఉన్న పేరొందిన రిటైల్ సంస్థలో ఉపాధి కల్పించుటకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఒక కార్యక్రమ ప్రణాళిక రూపొందించినది.

దీనికి సంబంధించి GHMC పరిధిలో నివాసం ఉంటున్న బ్రాహ్మణ యువతీ యువకులు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వెబ్ సైట్ (https://brahminparishad.telangana.gov.in/) ను సందర్శించి అందు లభ్యపరిచిన దరఖాస్తును పూర్తి చేసి, పదవ తరగతి పాస్ సర్టిఫికెట్ ను జతపరుస్తూ ఈ నెల 18వ తేదీ లోపు ఆన్ లైన్ లో అప్లై చేసుకొనవలెను. గడువు తేదీలోగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పై అర్హతలు కలిగి ఉన్న వారిని మౌఖిక ఇంటర్వ్యూకు పిలవడం జరుగుతుంది. మౌఖిక ఇంటర్వ్యూలు ఆగష్టు, 23వ తేదీ నుండి బొగ్గులకుంటలో ఉన్న దేవాదాయ శాఖ కమీషనర్ కార్యాలయం (ధార్మిక భవనం)లో, మూడవ అంతస్తులో ఉన్న బ్రాహ్మణ పరిషత్తు కార్యాలయంలో జరుపబడతాయి.

అర్హులుగా ఎంపికైన యువతీ యువకులకు TASK నందు మూడు రోజుల ఉచిత మౌఖిక శిక్షణ ఇచ్చి, ఆ పిదప ఈ నెల 28 తేదీ నుండి రిటైల్ సంస్థలో ఉపాధి కల్పించబడుతుంది. ఉద్యోగంలో అంతర్భాగంగా వారికి మూడు వారాలపాటు ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ ఉద్యోగం పొందిన యువతీ యువకులు నెలకు రూ.14 వేల నుండి 15 వేల రూపాయల వేతనం పొందుటకు అవకాశమున్నది. ఈ సదవకాశాన్ని వినియోగించుకొనవలసిందిగా నిరుద్యోగులైన పేద బ్రాహ్మణ యువతీ యువకులకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు విజ్ఞప్తి చేయుచున్నది.